# రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

- మొదటి పేజి తరువాయి

చట్ట ప్రకారం అధికారికంగా అమలు వెంటనే వీలుకాకపోతే పార్టీపరంగా 42% రిజర్వేషన్ల అమలు ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కొందరు పార్టీ నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు సమాచారం. ఈ అంశంపై మంత్రివర్గంలో కూలంకషంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. 17న జరిగే మంత్రివర్గ సమావేశంలో
ఈ ఎన్నికలపై చర్చిస్తామని ఇటీవల సీఎం కూడా తెలిపారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గిగ్ వర్కర్ల నూతన విధానంపైనా చర్చించి ఆమోదం తెలిపే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో పెండింగులో ఉన్న పలు అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, నిధులు రావాల్సి ఉంది. వాటి వివరాలపైనా మంత్రివర్గంలో చర్చించి,
నివేదిక రూపొందించి రాష్ట్ర ఎంపీలకు పంపాలని ప్రభుత్వం యోచి స్తోంది. వచ్చే నెల నుంచి జరిగే పార్లమెంటు సమావేశాల్లో కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఎంపీలకు ప్రభుత్వం సూచించనున్నట్లు తెలుస్తోంది.

# ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

సెల్‌ఫోన్లను గుర్తించినట్టు సమాచారం. నిందితుడిని బషీర్‌బాగ్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్)కు తరలించి కీలక సమాచారం సేకరించారు. అనంతరం నాంపల్లి న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**సర్వర్లను హ్యాక్ చేసి..**

ఏపీలోని విశాఖపట్నం నివాసి ఇమ్మడి రవి ఉన్నత విద్యావంతుడు. సాంకేతిక అంశాలపై మంచి పట్టు సంపాదించాడు. ప్రపంచంలో ఎలాంటి సర్వర్ అయినా, ఎంత భద్రత ఉన్నా హ్యాక్ చేయటంలో దిట్ట. పైరసీ వైపు మళ్లిన అతడు కొత్త సినిమాలు భద్రపరిచే క్లౌడ్‌ఫ్లేర్, ఓటీటీ వేదికల సర్వర్లను తేలికగా హ్యాక్ చేసి హెచ్‌డీ క్వాలిటీతో సినిమాలు, వెబ్‌సిరీస్‌లను డౌన్‌లోడ్ చేసేవాడు. వాటిని కరేబియన్ దీవులు కేంద్రంగా ఉన్న సర్వర్లలో నిక్షిప్తం చేసి వెబ్‌సైట్ల ద్వారా ఉచితంగా వీక్షించే అవకాశం కల్పించాడు. తెలుగు సినిమాలు, వెబ్‌సిరీస్‌లతోపాటు కన్నడ, తమిళం, హిందీ, మలయాళం తదితర భాషలకు సంబంధించి తెలుగు డబ్బింగ్‌తో విడుదలైన వాటిని ఐ బొమ్మ, బప్పంలో ఉంచాడు. తానెవరో తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు. 'నా వద్ద కోట్ల మంది డేటా ఉంది. ఈ వెబ్‌సైట్ మీద ఫోకస్ చేయటం ఆపండి' అంటూ గతంలో అతడు పోలీసులకు సవాల్ విసిరినట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ లేఖ ఆ మధ్య చక్కర్లు కొట్టింది.

**ఆమ్‌స్టర్‌డామ్ నుంచి వచ్చి చిక్కి..**

ఈ ఏడాది విడుదలైన పలు తెలుగు సినిమాలు పైరసీ బారిన పడడంతో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విభాగంలోని యాంటీ వీడియో పైరసీ సెల్ ఆగస్టు 30న నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఐబొమ్మ వంటి 65 మిర్రర్ వెబ్‌సైట్లు వేదికగా పలు సినిమాలు పైరసీ జరుగుతున్నట్టు పేర్కొంది. ఈ వెబ్‌సైట్లను ప్రతి నెలా 37 లక్షల మంది చూస్తున్నట్టు నిర్ధారించారు. కేసు నమోదు చేసిన పోలీసులు సర్వర్లను హ్యాక్ చేసి డౌన్‌లోడ్ చేసుకున్న సినిమాలను పైరసీ ముఠాలకు విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను సెప్టెంబరు 29న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి ఐ బొమ్మ సూత్రధారి కోసం వేట ప్రారంభించారు.
సెప్టెంబరు 30 వరకు కూకట్‌పల్లిలోని తన నివాసంలోనే ఉన్న రవి అక్టోబరు
1న ఇక్కడి నుంచి మాయమయ్యాడు. అతడి కదలికలపై గురిపెట్టిన పోలీసులు కీలక సమాచారం సేకరించారు. అక్టోబరు 3న నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌లో పాగా వేసినట్టు అంచనాకు వచ్చారు. పోలీసులకు పట్టుబడకుండా ఫ్రాన్స్, కరేబియన్ దీవులు, నెదర్లాండ్స్ తదితర ప్రాంతాల్లో ఉన్నట్టు ఐపీ అడ్రస్‌లతో ఏమార్చుతూ వచ్చాడు. తనను పోలీసులు పసిగట్టలేరనే ధీమాతో ఆమ్‌స్టర్‌డ్యామ్ నుంచి కూకట్‌పల్లికి చేరాడు. అతడి కదలికలను గమనిస్తూ వచ్చిన పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు.

# రాష్ట్రాభివృద్ధిలో మహిళా శక్తిది కీలక పాత్ర

- మొదటి పేజి తరువాయి

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని, మాదాపూర్ శిల్పారామం తరహాలో హైదరాబాద్‌లో మరిన్ని మహిళాశక్తి బజార్‌లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. శనివారం ప్రజాభవన్‌లో మండల సమాఖ్య నూతన అధ్యక్షురాళ్ల రాష్ట్రస్థాయి సదస్సులో ఆమె ప్రసంగించారు."రాష్ట్రంలో కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే అనేక సమాఖ్యల్లో రూ.కోట్ల నిధులు ఉండడంతో లక్ష్యం దిశగా పయనిస్తున్నాయి. ఇందిరాగాంధీ జయంతి అయిన నవంబరు 19న మహిళాశక్తి బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపడతాం. మహిళా సంఘాలు ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత ముందుకెళ్లాలి. ఆర్థికంగా నిలదొక్కుకోని మహిళలను ప్రోత్సహించాలి. రుణాల స్వీకరణ, వ్యాపారాల నిర్వహణలో సాయం చేయాలి. అన్యాయాలకు గురైన వారికి అండగా ఉండాలి. గ్రామం, బడి, అంగన్‌వాడీ, పీహెచ్‌సీల నిర్వహణలో మహిళా సమాఖ్యలు క్రియాశీలకంగా వ్యవహరించాలి" అని సీతక్క సూచించారు. సమావేశంలో మహిళా కమిషన్, ఆర్థిక సంస్థల ఛైర్‌పర్సన్లు నేరెళ్ల శారద, శోభారాణి, సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్, అన్ని జిల్లాల గ్రామీణాభివృద్ధి విభాగం అధికారులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు మళ్లీ వర్షాలు..?

- మొదటి పేజి తరువాయి

ఇది వచ్చే 24 గంటల్లో వాయువ్య దిశగా కదులుతూ తీరాన్ని తాకే అవకాశం ఉన్నట్లు తెలిపారు. దీంతో బంగాళాఖాతం నైరుతి, పశ్చిమ దిశగా అండమాన్ సముద్ర మార్గంలో ఆవర్తనం కదులుతున్నట్లు చెప్పారు. దీంతో దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 35 నుంచి 55 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం (నవంబర్ 17) వరకు చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

# ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది

- మొదటి పేజి తరువాయి

ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప
ఎన్నికల్లో విజయం సాధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును గాడిద మీద ఎక్కించి ఊరేగించామా? అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు.
రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

# సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనమిక ఫోరంతో కీలక ఒప్పందం

ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి, ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకుంది. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటు పై డబ్ల్యూఈఎఫ్ తో ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభు త్వంతో కలిసి పని చేసేందుకు డబ్ల్యూఈఎఫ్ ముందుకు రావడం సంతోషం. ప్రపంచం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగం గురించే ఆలోచన చేస్తోంది. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఏపీలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అతి తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. అప్పుడే ఇంధన రంగంలో సుస్థిరత సాధ్యం అవుతుంది. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, గృహాలు ఇలా అన్నిటికీ ఇలా ప్రతి రంగానికీ విద్యుత్ అవసరమే. ఈ మేరకు విద్యుత్ డిమాండ్ ను తట్టుకు నేందుకు మరింత విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలకు లాభాలు కల్గించేలా, మరింత మేలు జరిగేలా ఎక్కడి కక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విధానాలను కూడా తయారు చేసుకుం టున్నాం. ట్రాన్స్ మిషన్ నష్టాలను కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టాం. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రజలకు ప్రయోజనాలు కలిగేలా వ్యవస్థలు ఉండాలి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ఏపీలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా చేపట్టాం అని ముఖ్యమంత్రి వివరించారు.

**డేటా సెంటర్లకు విద్యుత్ తక్కువ ఖర్చులో ఇవ్వగలగాలి: నారా లోకేష్**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకు వెళ్తోంది. 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశాం. ఇప్పుడది సాకారం అయ్యింది, ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్ తయారు చేయటం ఓ సవాలు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశం. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే ఆధునిక టెక్నాలజీల పై ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు వాటిని నిజం చేస్తున్నారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుంది. సీఎం ఆలోచన చేస్తే దానిని తక్షణం అమలు చేయాలని ఆదేశిస్తారు.

# డొనాల్డ్ ట్రంప్ బిగ్ యూటర్న్- భారత్ కు భారీ ఊరట

-మొదటిపేజీ తరువాయి

దిగుమతులను కుదింపు పరిధి లోకి తీసుకొచ్చారు. టీ, కాఫీ, అరటిపండ్లు, పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలు వంటివి ఇందులో ఉన్నాయి. ఇష్టాను సారంగా విధిస్తోన్న టారిఫ్ లతో డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని దేశాలనూ బెంబేలెత్తించిన విషయం తెలిసిందే. రష్యాను బద్ధశత్రువుగా పరిగణించారు. ఆ దేశంతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న.. ప్రత్యేకించి- క్రూడాయిల్ కొనుగోలు చేస్తోన్న దేశాలన్నింటి పైనా విరుచుకుపడుతున్నారు, కొరడా ఝుళిపించారు. ఈ క్రమంలో భారత్ పై ఇప్పటికే ఎకాఎకిన 50 శాతం అదనపు టారిఫ్ లను విధించారు. తొలుత- 25 శాతంతో సరిపెట్టుకున్నాడనుకున్నప్పటికీ- ఆ తరువాత తాజాగా మరో 25 శాతం అదనపు వడ్డింపులు వడ్డించారు. ఫలితంగా 50 శాతం టారిఫ్ భారం భారత్ పై పడింది. దీనివల్ల భారత్ పై అదనపు భారం పడింది. భారత్ సహా వివిధ దేశాల నుంచి దీని పై తీవ్ర వ్యతిరేకత సైతం ఎదురైంది. అమెరికన్లు కూడా దీని పై గుర్రుగా ఉంటూ వస్తోన్నారు. ఈ టారిఫ్ వల్ల ధరలు పెరగవని ట్రంప్ ఎప్పటి నుంచో వాదిస్తున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి. ఉత్పత్తుల ధరలలో తీవ్ర పెరుగుదల కనిపించింది. అమెరికాలో బీఫ్ ధరలు రికార్డు స్థాయిలో పెరగడం ఆందోళన కలిగించే విషయం. బ్రెజిల్ అమెరికాకు బీఫ్ ప్రధాన ఎగుమతిదారు. బ్రెజిల్ పై భారీ సుంకాలు విధించడం వల్ల అమెరికాలో బీఫ్ ధరలు వేగంగా పెరిగాయి. ఈ నెలలో జరిగిన నాన్-ఇయర్ ఎన్నికల్లో ఆర్థికపరమైన ఆందోళనలు ప్రధాన అంశంగా మారాయి. ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కనిపించింది. ఫలితంగా వర్జీనియా, న్యూజెర్సీలలో డెమొక్రాట్లు ఘన విజయం సాధించారు. దీంతో డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తగ్గారు. ఈ పరిణామాల మధ్య ట్రంప్ తాజా నిర్ణయాలను తీసుకున్నారు, టారిఫ్ ను తగ్గించారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై సంతకం చేశారు. అధికారికంగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం, బీఫ్, కాఫీ, పండ్లతో పాటు టీ, పండ్ల రసాలు, కోకో, సుగంధ ద్రవ్యాలు, అరటిపండ్లు, నారింజ, టమాటాలు, కొన్ని రకాల ఎరువులపై విధించిన టారిఫ్ ను కూడా తొలగించారు. వీటిలో కొన్ని ఉత్పత్తులు అమెరికాలో ఉత్పత్తి కావు. ఇప్పుడు ఈ వస్తువుల ధరలు తగ్గుతాయని ఆశిస్తున్నారు.

# ఎపిలో సెమి కండక్టర్స్, చిప్ డిజైనింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి

-మొదటిపేజీ తరువాయి

చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎపి ఐటి, సెమీ కండక్టర్స్ పాలసీ 2.0 లో దేశం లోనే అత్యుత్తమ ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. సంస్థ చైర్మన్ చీదా చిదంబరం మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్-ఇన్-ప్యాకేజ్ (సిప్) సొల్యూషన్స్ కోసం అధునాతన 3డి వేఫర్ స్టాకింగ్ (వేఫర్-ఆన్-వేఫర్, డై-ఆన్-వేఫర్)పై తాము దృష్టి సారించినట్లు చెప్పారు. ఏఐ జిపియు లు, సిపియు లు, హై-బ్యాండ్ విడ్త్ మెమరీ (హెచ్బిఎం), పవర్ మేనేజ్‌మెంట్ ఐసీ లు (పిఎంఐసి లు) తయారీ పై తమకు ఆసక్తి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనల పై తమ సంస్థలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# రేమాండ్ గ్రూప్ ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

జిల్లా టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ ను కూడా రేమాండ్ కంపెనీ ఏర్పాటు చేస్తోంది. మొత్తంగా రూ.1,201 కోట్ల పెట్టుబడులతో మూడు వేర్వేరు పరిశ్రమల్ని ద్వారా 6,500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయి.
20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. అధికారం లోకి వచ్చిన 18 నెలల్లోనే 20 లక్షల పెట్టుబడులు సాధించాం. 2027 నాటికి ఈ మూడు ప్రాజెక్టులు ప్రారంభిస్తామని రేమాండ్ హామీ ఇచ్చింది. రాయలసీమ లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశాం.
కియా మోటార్స్ ఇప్పటికే ఉంది ఏరోస్పేస్, డిఫెన్సు కారిడార్లు వస్తున్నాయి. విమానాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా వాటి ఉత్పత్తి కూడా మరింత పెరగాలి. రేమాండ్ గ్రూప్ దేశ ఏరోస్పేస్, రక్షణ అవసరాలను తీర్చేలా పరికరాలు తయారు చేయటం అభినందనీయం అన్నారు.

# బీఆర్ఎస్లో సోషల్ యుద్ధాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తావిస్తూ, 15 మంది ఇండిపెండెంట్లు ఎవరికి మద్దతివ్వాలని తనను అడిగితే తనకు సంబంధం లేదని చెప్పానని, అయితే వారే హరీశ్‌రావు వద్దకు వెళ్లగా 'మీ ఇష్టం' అని ఆయన సమాధానమిచ్చారని కవిత ఆరోపించారు. తాను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి దూరంగా ఉన్నానని, కానీ పార్టీలో కీలక నేతగా ఉన్న హరీశ్‌రావు ఇలా వ్యవహరించడం మోసం చేయడమేనని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకే కృష్ణార్జునులని, ట్వీట్లు చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు.బీఆర్ఎస్ నేతలు తమ ఆస్తులు పెంచుకున్నారు కానీ, పార్టీ కేడర్‌ను పెంచుకోలేదని కవిత దుయ్యబట్టారు. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకప్పుడు కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించి పార్టీని వీడిన పద్మా దేవేందర్‌రెడ్డికి ఇప్పుడు హరీశ్‌రావు ఎందుకు మద్దతిస్తున్నారని నిలదీశారు. మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల కల్పనలో విఫలమైందని, యువతకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. హరీశ్‌రావు బినామీలకు, వారి కంపెనీలకు ముఖ్యమంత్రితో సంబంధాలున్నాయని కూడా ఆమె ఆరోపించారు.

## టిఆర్ టిఎఫ్ అధ్యక్షులుగా, జగన్ లాల్ ఏకగ్రీవం

- టిఆర్ టిఎఫ్ చేగుంట మండల కమిటీ ఏకగ్రీవం



**నవంబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట /**టిఆర్ టిఎఫ్ చేగుంట మండల అధ్యక్షులుగా కే జగన్ లాల్, ఎస్ఏ(హిందీ) జెడ్పిహెచ్ఎస్ కరీంనగర్ మరియు మండల ప్రధాన కార్యదర్శిగా రు దేవరాజ్,
ఎస్ జి టి యుపిఎస్ పులిమామిడి గార్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల టిఆర్ టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ గారు అభినందనలు తెలియజేశారు. ప్రణీద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు నడుస్తుంది. ఉపాధ్యాయ మిత్రులంతా, టిఆర్ టిఎఫ్ ను అందరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన మండల కమిటీ సంఘ్ కార్యక్రమాలను ఉపాధ్యాయులకు చేరవేస్తూ, వారికి చేరువ కావాలని సూచించారు.
నూతన కమిటీ మాట్లాడుతూ మాపై నమ్మకముంచి భాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల శ్రేయస్సుకై తమ వంతు భాధ్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారు
జిల్లా కౌన్సిలర్ లుగా వి వెంకన్న, పిఎస్ హెచ్ఎం బోనాల మరియు అబ్దుల్ రషీద్, ఎస్ఏ(బయో), శ్రీనివాస్, ఎస్జిటి లు ఎన్నికయ్యారు.

## రైతులకు నాలుగు నెలలుగా డబ్బులు చెల్లించని, ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ శక్తి సీడ్స్

SHAKTHI
BRAND
SEEDS

**నవంబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట /** మెదక్ జిల్లా చేగుంట మండలం చిన్న శంకరంపేట మండలంలో గల, శక్తి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు యాజమాన్యం వారు 2024 యాసంగిలో వరి ఆడ మగ విత్తన ఉత్పత్తి పంట కొరకై ఎస్సార్ 30 అనే రకం రైతులకు చందంపేట శంకరంపేట శాలిపేట గజగట్లపల్లి పోలంపల్లి సంకాపూర్ ఇబ్రహీంపూర్ గల గ్రామాలలో వితనోత్పత్తిని అనగా ఆడ మగ వరి పండించడానికి వాళ్లు వాళ్ల రైతులకు మోటివేషన్ చేసి పంట వేయించినారు వీరు కంపెనీ వారు ఈ యొక్క పంటను ఆడ విత్తనాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని మాట ఇచ్చినారు ఒక క్వింటాకు 12 వేల రూపాయలు ఇస్తామని మాట ఇచ్చినారు ఒకవేళ దిగుబడి రానీయడల అన్ని రకాలుగా పని చేసిన తర్వాత కంపెనీ యాజమాన్యం చెప్పిన విధంగా చేసిన తర్వాత దిగుబడి రాని యెడల ఒక ఎకరానికి నష్టపరిహారం కింద 75000 నష్టపరిహారం చెల్లిస్తామని ఒప్పుకొని మాట ఇచ్చినారు ఈ యొక్క ధాన్యం తీసుకొని వెళ్ళిన రోజు నుంచి 45 రోజులలోపు డబ్బులు చెల్లిస్తామని ఒప్పుకున్నారు ఇప్పుడు మేము డబ్బులు అడగగా మీరు పండించిన పంట మాకు సరిగ్గా రాలేదు అని మమ్మల్ని మోసం చేయడం జరుగుతుంది ఇందులో ఉన్న మధ్యలో ఉన్న ఆర్గనైజర్లు ను డబ్బులు నుఅడగగా కంపెనీ ఇచ్చిన కాడికి ఇస్తాను నేనేం చేయలేను అని చెప్పాడు ఆయనను తీసుకొని రైతులము అందరము నాలుగు సార్లు కంపెనీ వద్దకు వెళ్లిన వాళు ్ళ ఇవ్వాల రేపు ఇస్తామని మాట ఇచ్చి 5 నెలలు గడుస్తున్న సగం డబ్బులు మాత్రమే చెల్లించారు మిగతా డబ్బులు అడగ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి డబ్బులు మేము ఇచ్చే కాడికి ఇచ్చాము మీకు దిక్కున చోట చెప్పుకోండి అని మమ్మల్ని బెదిరించి పోలీసులతో బెదిరించారు ఇట్టి పంటను పండించి మాకు ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు కంపెనీ స్పందించడం లేదు దీన్ని ఈ యొక్క విషయాన్ని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు తెలిపారు,

## ప్రకాష్ సౌండ్స్, లైటింగ్స్ వారు ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 15,**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా భద్రాచల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె రసూల్ ఆదేశాల మేరకు భద్రాచలం ప్రకాష్ సౌండ్స్ అండ్ లైటింగ్స్ వారి ఆధ్వర్యంలో భద్రాచలం శాంతి నగర్ లో గల బ్రష్ స్కూల్ నందు బాలబాలికల మధ్యలో మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్కూల్ నందు ఉన్న అనాధ బాల బాలికలకు ప్రకాష్ సౌండ్ సెండ్ లైటింగ్స్ ప్రొప్రైటర్ కొత్త ప్రకాష్ దుప్పట్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ భద్రాచలం ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసినటువంటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు నిర్వహించడం మాకు ఆనందంగా ఉందని, నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా శ్రేయస్సు కోరుతూ కష్టపడే తుమ్మల నాగేశ్వరరావు లాంటి వ్యక్తి ఆ సీతారామ చంద్ర స్వామి వారికి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఆయన మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో ఆర్జి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, జయంత్, శ్రీకాంత్, సవల్ల శ్రీను,కార్తీక్, సాగర్, దుర్గ ప్రసాద్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : చీకటి కార్తీక్

## భద్రాచలంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 15,**యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని యువజన కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ పిలుపునిచ్చారు. భద్రాచలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చికటి కార్తీక్ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం, భద్రాచలం టౌన్, దుమ్ముగూడెం, చర్ల మండల పరిధిలోని ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేయాలని, అలాగే నియోజకవర్గ, మండల యువజన నాయకులకు ఏ సమస్య వచ్చిన తమ ద్రుష్టికి తెస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని అందరికీ వివరించాలని చెప్పారు. అలాగే ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువచేయాలన్నారు. ఐక్యతతో సమష్టిగా కలిసి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రానున్న రోజుల్లో జరగబోయే జిల్లా ఎక్స్టెండెడ్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీలు కసనబోయిన రామ్మూర్తి, గులాం మతిన్, పల్లి ప్రణయ్, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, ఉపాధ్యక్షులు గాడి విజయ్, పెద్ది రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్, పుదరి మౌనేష్ మండల అధ్యక్షులు వెంకట్, జితేంద్ర, సిద్ది ప్రవీణ్, వాంకుడోత్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు అనిల్, వెంసాయి, మణికంఠ, లావణ్య, కల్లూరి సంపత్ రేవంత్,రాజేష్, అశోక్, సదా శివ, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేను నడిచేందుకు నా ఫుట్ పాత్ నాకు కావాలి.

- ఫుట్ పాత్ లను క్లియర్ చేయాలి.
- డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి.
- అక్రమ నిర్మాణాలకు చేయూతనిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి.
- ఐటీడీఏ పీవో, కలెక్టర్ లు స్పందించాలి.
- సామాజిక కార్యకర్త. పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 15,**భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా ఫుట్ పాత్, డ్రైనేజీలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా నిర్మించారని, ప్రజలు నడిచేందుకు వీలుగా నిర్మించిన ఫుట్ పాత్ లను ఆక్రమించడం తీవ్రమైన చర్యగా పరిగణించాలని, నేను నడిచేందుకు మాకోసం ఏర్పరిచిన ఫుట్ పాత్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో అవినీతి సామ్రాజ్యం పెట్రేగుతూ విచ్చలవిడిగా అధికార యంత్రాంగాన్ని లోపరుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలిబాటను సైతం ఆక్రమించి అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం, దానికి సంబంధిత అధికారులు చేయూతనిచ్చే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు కూడా స్పందించకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిరక్షించాల్సిన అధికారులు ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా తమకున్న రాజకీయ పలుకుబడి, అండదండలతో తాము చెప్పిందే శాసనం అనే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కంచె చేనును మేసే విధంగా తయారైందన్నారు. ఆదివాసీ సంఘాలు, ఆర్టిఐ కార్యకర్తలు అధికారులకు వినతి పత్రాలు అందించిన చట్ట ఉల్లంఘన చేస్తూ చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలను పర్యవేక్షించి, గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి, ఏజెన్సీ చట్టాలను కాపాడవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సమంజసం కాదని, భద్రాచలంలో జరుగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలా నిర్మిస్తున్న మాకేమి సంబంధం లేదన్నట్లు చోద్యం చూస్తున్న గ్రామపంచాయతీ అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై త్వరలోనే కోర్టులో ఫిర్యాదు చేసి చట్టాలను పరిరక్షించుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు.

## బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 15,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘ%శీ% ప్రథమ సర్వసభ్య సమావేశం స్థానిక బి ఎస్ ఎన్ ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆవరణలో జరిగింది ఇట్టి సమావేశం లో సభ్యులు సమస్యల పరిష్కారం వాటి పరిష్కారం గురుంచి కులాంగా చర్చించారు ఇట్టి కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుండి సభ్యులు హాజరు అయినారు పలు సలహా సూచనలు చేసినారు పెన్షన్ లైఫ్ సర్టిఫికెట్స్ సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీం మొదులగు సమస్యలు సభ్యులు ఆరోగ్యం సమస్యలు ముఖ్యంగా చర్చించారు.
ఈ సమావేశం లో ఎమ్ ఆర్ డి వి శివరాంజీ. నూర్ మొహమ్మద్. జయంతరావు. రాజయ్య. మజీద్. ఆంజనేయులు. ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు .ం

## భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు...

- ఘనంగా నిర్వహించిన గౌతంపూర్ పంచాయితీ...
- ఆదివాసి గిరిజన విప్లవీరుడు స్వాతంత్ర సమరయోధుడు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 15,**చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీ లో బిర్సముండా 150 జయంతి వేడుకలు గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ షర్మిల ఆధ్వర్యం లో పంచాయతీ ఆఫీస్ ఆవరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిసా మొబిలైజర్ ఈసం పద్మ హాజరై బిర్సముండా చిత్రపటానికి పూలదండలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేసినారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన విప్లవీరుడు స్వాతంత్ర సమరయోధుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయుల పై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు స్మరించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ ప్రకటించింది భారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి.ఆయన చూపిన ధైర్యం నిస్వార్ధ సేవా మార్గం పోరాటం గిరిజనుల గౌరవం అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం. ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆదివాసి సమాజానికి తెలియజేసిన పద్మ.
ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఎస్ పి .రాణి ఏఎన్ఎం కౌసల్య ఆశ వర్కర్లు సరోజ సరిత పంచాయతీ వర్కర్లు శివ లీల రాజేశ్వరి పాపమ్మ వజ్రమ్మ మస్తాన్ పాష గ్రామస్తులు సుమలత మల్లేశ్వరి ఉపేంద్ర ఎలిజిబెత్ రాణి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# మోడీ, బీజేపీ, ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త కుట్ర...


**ఇది చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర!!**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),**మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, దేశంలో అందరికన్నా ముందుగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం చేయడం, దాన్ని కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ ఫాలో అవ్వడం, దేనికి నిదర్శనం? రాహుల్ గాంధీకి ఇదంతా తెలిసే జరుగుతా ఉందా? ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే రేవంత్ రెడ్డి, ఈ యొక్క సామాజిక న్యాయం ఎస్సీలకు రిజర్వేషన్ పేరుతో పడేసే కేవలం ఎంగిలి మెతుకుల్లోనేనా? ఈ దేశ సంపద, ముఖ్యమంత్రి పదవి,,మంత్రి పదవులు ఈ దేశ పరిశ్రమలు జడ్జెస్ నియామకాలు, పరిశ్రమ ల్లో అక్కర్లేదా? రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి..
నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశ వ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ గారు? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, చంద్రబాబు మాల సామాజిక వర్గం పై ప్రగతించుకుంటే, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాలలపై తనకు ఏ విధమైన ఈర్ష ద్వేషాలు ఉన్నాయో చేసి చూపించాడు, మాలల హెూల్సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తూ ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్ల బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తూ ఉన్నారు ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా
ఈ కార్యక్రమంలో, పల్లంటి రమేష్, అల్లాడి పౌల్ రాజు, బొజ్జ వెంకటేశ్వర్లు, చిట్టి రాజారత్నం, బాబు, బండి కళ్ళ రవిబాబు, బత్తుల రమేష్ , బిట్ర సాయి బాబు బల్లెం లక్ష్మణ్, కనపర్తి రాజారావు, నెల్లి సూరిబాబు, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ను అభినందించిన కొత్వాల....

## మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి,( సాయి కౌశిక్)నవంబర్ 15,**జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సుమారు 25వేల భారీ మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ యూసఫ్ గూడ లోని నవీన్ యాదవ్ స్వగృహంలో ఆయనను కొత్వాలతో పాటు పలువురు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు శాలువ బొకేలతో సన్మానించారు.ఆయనను అభినందించారు. మంత్రి పొంగులేటిని కలిసిన కొత్వాల: శనివారం సెక్రటేరియట్లో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు కలసి నవీన్ యాదవ్ విజయంలో ప్రధాన బాధ్యత వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పొంగులేటిని శాలువా బొకేలతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,వై వెంకటేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు పుస్తక పఠనం ప్రాధాన్యత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 15,**జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన గ్రంథాలయం లో నిర్వహించ బడినది ఈ గ్రంథాలయ పుస్తక ప్రదర్శనలో గ్రంథాలయ కార్యదర్శి కి. కరణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు వివిధ పాఠశాల నుంచి సుమారు నాలుగు వందలు పైగా విద్యార్థిని విద్యార్థులు పుస్తక ప్రదర్శనకి వచ్చి ఉన్నారు వారు పుస్తకములను పరిశీలించారు.

ఈ సందర్భంగాకే కరుణ కుమారి మాట్లాడుతూ పుస్తక పఠన తోనే విద్యార్థుల భవిష్యత్తు ఉందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని కథ పుస్తకాలు, ప్రముఖుల జీవిత చరిత్రను విద్యార్థినే విద్యార్థులకు జ్ఞానం పెంపొందించే పుస్తకాలు ఎన్నో ఉన్నాయని వారి ఖాళీ సమయంలో గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి వందలాది విద్యార్థులు వచ్చి పుస్తక ప్రదర్శనను వీక్షించారు తదనంతరం కార్యదర్శి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయము మొదలుకొని పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీసి పుస్తక ప్రాధాన్యతను చాటి చెప్పారు గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో గ్రంథాలయాలు నేటి దేవాలయాలు అనే నినాదాలు ఇచ్చుతూ ర్యాలీని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రామచంద్ర కళాశాల అధ్యాపకురాలు పద్మా గ్రంథపాలకురాలు జి మణి మృదుల మధుబాబు రుక్మిణి గ్రంథాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు

# డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**సి.కే న్యూస్, చింతకాని ప్రతినిధి:** చింతకాని ప్రాదమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో “ ముందుగా ప్రతిజ్ఞ చేపించి తర్వాత ర్యాలీగా కొనసాగించడం జరిగినది. ప్రపంచ మదుమేహ దినోత్సవం” సందర్భంగ ర్యాలీ తీసిన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లైవ్ టెలికాస్ట్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మధుమేహం దాని యొక్క ప్రాముఖ్యత స్పెషలిస్ట్ డాక్టర్ల చేత ప్రముఖ గుండె వైద్య నిపుణులు నిపుణులు మరియు ఎండోక్రైనాలజిస్ట్ అండ్ యూరాలజిస్ట్ వారిచే అందరికీ ఆరోగ్య అవగాహన సదస్సు సవివరంగా నిర్వహించడం జరిగినది జీవన శైలి, రోజు శారీరక శ్రమ 30 నిమిషాల నడక ఆహార నియమాలు పాటించడం ముఖ్యంగా క్రమం తప్పకుండా మందులు వాడటం మధుమేహం పై జబ్బు పై అవగాహన కలిగి ఉండడం తీసుకోవలసిన జాగ్రత్తలు తగిన సూచనలు చేయడం జరిగినది. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన 52 మందికి రక్త పరీక్షలు చేయడం మరియు మందుల పంపిణీ చేయనైనది. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్లు వీరేందర్ నాగేశ్వరరావు కృష్ణారావు పిడిఎమ్ఓస్ సోయల్ అనిల్ సుప్రియ గ్రీష్మ సిస్టర్లు ఆశాలు మొదలైన వారు పాల్గొన్నారు

# దేశభక్తి పెంపొందించే దిశగా సంస్కర్తలు ముందుకు రావాలి....



- శ్రీ సరస్వతీ శిశు మందిర్ విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవ రావు....
- లక్ష రూపాయలు అభివృద్ధిపనులకు ప్రకటించిన విద్యా సంస్కర్త...
- మానవ విజ్ఞానానికి విశ్వరూపమే చదువు....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 15,**మానవ విజ్ఞానానికి విశ్వరూపమే చదువు, అందుకొరకు విద్యా సంస్కర్త లు బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి దోహద పడాలని శ్రీసరస్వతీ శిశు మందిరాల విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవ రావు విద్యా సంస్కర్తలైన ప్రబంధ కారిని కమిటీ సమితి సంచాలకుల సమావేశములో సూచించారు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ను విభాగ్ అధ్యక్షులు కార్యవర్గం శనివారం సందర్శించింది. విభాగ్ అధ్యక్షులు శ్రీమాన్ దేవకి వాసుదేవ రావు శిశు మందిర్ అభివృద్ధిపై దిశా నిర్దేశం చేశారు పాఠశాల అభివృద్ధి పనుల నిమిత్తం లక్ష రూపాయలను ఆయన ప్రకటించారు పాఠశాల ఒక ఇల్లు వంటిదని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల వంటి వారిని ,విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించే విధంగా విలువలతో విద్యను అందించుటలో శ్రీ సరస్వతి విద్యా మందిరాలు నిలయాలై నిలిచాయని ఆయన కొనియాడారు. శిశు తరగతి నుండి పాఠశాల విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించాలని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అలవాడే విధంగా ఆచార్యులు తీర్చిదిద్దాలని ఆయన సూచించారు పాఠశాల ప్రబంధ కారినికమిటీ అధ్యక్షులు శంకర్ బాబు కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి కోశాధికారి ఆర్ఎస్ రామానుజం పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న తీరును ఆయన ప్రశంసించారు. విలువతో కూడిన ఆధ్యాత్మిక విద్యను అందించడం శిశు మందిరాలు ముందు వరసలో నిలుస్తున్నాయని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు శ్రీ సరస్వతి శిశు మందిరాల మండల జిల్లా స్థాయిలో ఉన్న విద్యాసంస్కర్తలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు విద్యా సంస్కర్తలు పాఠశాల విద్యార్థులకు స్కాలర్షిప్లు ప్రకటించడం పై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యా అభివృద్ధికి విద్యా సంస్కర్తలు ముందుకు రావాలని ఆయన సూచించారు విభాగ్ ప్రభారి నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు విద్య విషయం సాంస్కృతిక విషయాలపై దిశా నిర్దేశం చేశారు శిశుమందిర్ ప్రబంధ కారి కమిటీ లో అధ్యక్షులుగా తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో ,అభివృద్ధి పనుల్లో ముందువరుసలో నిలచిన కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి , కోశాధికారీ ఆర్ఎస్ రామానుజమ్ ల పట్టుదల ప్రశంసనీయమని అన్నారు. విభాగ్ అధ్యక్షులు గా బాధ్యత తీసుకున్న నాటినుండి శ్రీమాన్ దేవకి వాసుదేవ రావు కృషి ప్రశంసనీయమని ఆయన అభివర్ణించారు అనంతరం ఆచార్యులతో బహుభాష ప్రావీణ్యం పై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి కరవెల్లి వెంకట శ్రీనివాసరావు, పాఠశాల ప్రబంధ కారిని కమిటి అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి కోశాధికారి ఆర్ఎస్ రామానుజమ్ విభాగ్ సహకార దర్శి పిల్లి రాజేశ్వరరావు సలహా కమిటీ సంచాలకులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్ ,డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,త్రినాథ్ ,బోగ నారాయణ అయిత ప్రకాష్ రావు, శైక్షనిక్ ప్రము ఖ్ కృష్ణమూర్తి, పాఠశాల ఆచార్యులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్.

## దిగ్విజయంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 15,**నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని అలాగే ఈరోజు జన్జాతీయ గౌరవ దివస్, బిర్సా ముండ జయంతి జరుపుకోవడం కూడా గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.
సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించు కుని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు.
ఈ సందర్భంగా మేరా యువభారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కె. భాను చందర్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. షేక్ అబ్దుల్ రెహ్మాన్, డి.వై.స్.ఓ పరంధామ రెడ్డి, ఎన్.సి.సి నయాబ్ సుబేదార్ లక్ష్మణ్, జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డా.వేముల కామేశ్వరరావు, ఇడి కాలేజీ ప్రిన్సిపాల్ పి.పద్మ, మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ కె. భాను చందర్, కన్వీనర్ పి.భిక్షపతి,కో-కన్వీనర్ బి.గోపికృష్ణ, బి.ప్రభాకర్ రెడ్డి మరియు జాగృతి యూత్ అసోసియేషన్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ మరియు మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ కాంప్లెక్స్ కన్వీనర్, కో కన్వీనర్ల ఎన్నిక



**నవంబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట /**
చేగుంట మండల మండల కేంద్రంలో, చేగుంట కాంప్లెక్స్ తపస్ కన్వీనర్ గా కొండ చరణ్ (ఎంపీపీఎస్ చేగుంట బాయ్స్ స్కూల్), కో కన్వీనర్ గా కే.విజయలత (ఎంపీపీఎస్ చేగుంట గర్ల్స్ స్కూల్) బోనాల కాంప్లెక్స్ కన్వీనర్ గా శ్రీనివాస్ (ఎంపీపీఎస్ రుక్మాపూర్), కో కన్వీనర్ గా స్వరూప రాణి, (ఎంపీపీ ఎస్ కిష్టాపూర్) మక్కరాజ్ పేట్ కాంప్లెక్స్ కన్వీనర్ గా సంగీత (ఎంపీపీఎస్ కసాన్ పల్లి), కో కన్వీనర్ గా ఎం నరేష్, (ఎంపీపీఎస్ చందాయి పేట్), ఎన్నికైనట్లు తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, జిల్లా బాధ్యులు మల్లారెడ్డి, బాలిశెట్టి రేఖ, దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్, పట్లూరి యాదగిరి, తిరుపతి, సుమతి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అమరేశ్వరి, మండల బాధ్యులు రాధా ,సరస్వతి, ఎం శ్రీనివాస్, భూపాల్, నరసింహారెడ్డి, బంగారయ్య, వీణ, మంజులత,సంధ్యారాణి, ఉమాదేవి, వనిత, శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్మేళాను సద్వినియోగం చేసుకోండి..

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా...
- సింగరేణి అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలన...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 15,**ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం మెగా జాబ్ మేళాను తీర్చి దిద్దుతున్నామని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్లో ఆదివారం జరిగే మెగా జాబ్మళా ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ పిఆడ్పి కె వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేమ్ రాజ్ తదితర అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దాదాపు 65కి పైగా కంపెనీలు తరలివస్తున్నాయని, ఇప్పటికే సమారు 5 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగరేణి యాజమాన్యం సహకారంతో జాబ్మెళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీస్థాయిలో జరగనున్న ఈజాబ్ మేళాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికే వలువురు రిజిష్టన్ చేసుకున్నారని, పేర్లు నమోదు చేసుకోని వారి కోసం క్లబ్ ఆవరణలో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. సింగరేణి ఎస్ఓ 2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం వర్సనల్ మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జున రావు, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, వంగా వెంకట్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) నవంబర్ 15,**
స్థానిక ఇల్లందు కోర్ట్ ఏరియాలో గల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణ నందు శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ కక్షిదారులు పంతాలకు పోకుండా రాజీ పడతగిన పోలీస్ కేసులు, మనోవర్తి, గృహహింస , చెక్ బౌన్స్ , సివిల్ కేసులు రాజీ చేసుకోవాలని తద్వారా ఎంతో విలువైన కాలాన్ని డబ్బు వృధా కాకుండా ఆదా చేసుకోవచ్చు అని లోక్ అదాలత్ రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లేనని పై కోర్టుకు వెళ్లి అప్పిల్ చేసుకునే అవకాశం ఉండదని తెలిపినారు. కనుక కక్షిదారులు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె .ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి కీర్తి కార్తీక్ , న్యాయవాదులు .దంతాల ఆనంద్, పి .బాలకృష్ణ, పి .అనిల్ కుమార్, బి రవి కుమార్ నాయక్ ఏ .భరత్ తదితరులు పాల్గొన్నారు

## దుమ్మురేపిన నవీన్...



జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో గతంలో నవీన్ యాదవ్ పోటీ చేశాడు.. అయినప్పటికీ అతడికి విజయం దక్కలేదు.. అయితే ఈసారి మాత్రం నవీన్ యాదవ్ విపరీతంగా కష్టపడ్డాడు. ఒకరకంగా తన శక్తిని మొత్తం కూడ తీసుకొని ప్రయత్నించాడు. రకరకాల ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ.. తనమీద వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ ఏమాత్రం భయపడకుండా.. రేవంత్ రెడ్డి అండతో ముందుకు వెళ్లాడు. గతంలో ఎదురైనటములకు సరైన సమాధానం చెబుతూ.. సాలిడ్ విక్టరీ సాధించాడు. వాస్తవానికి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం మామూలు విషయం కాదు. ఇది కేవలం ఒక ఉపఎన్నిక మాత్రమే కాదు.. గులాబీ పార్టీకి కాంగ్రెస్ పార్టీ తిరుగులేని సమాధానం చెప్పింది. రేవంత్ రెడ్డి స్టామినా ఏమిటో నిరూపించింది. ఇకపై మంత్రులు రేవంత్ రెడ్డి ముందు కాలర్ ఎగిరేసే అవకాశం ఉండదు. ముఖ్యంగా కొంతమంది మంత్రులు తలబిరుసుతనాన్ని ప్రదర్శించడానికి అవకాశం ఉండదు. నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ గెలుపు తిరుగులేని బూస్ట్ ఇచ్చింది. ఆయన రాజకీయ జీవితానికి ఒకరకంగా మైలు రాయి లాగా నిలిచింది. తన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ అందుకోలేని రాజకీయ ఘనతను అందించింది.. మాగంటి సునీత ఏదో ఆరోపిస్తోంది గాని.. నవీన్ యాదవ్ సాధించిన గెలుపు మామూలుది కాదు. ఆయన ఏ స్థాయిలో విజయం సాధించాడో.. ఏ స్థాయిలో జూబ్లీహిల్స్ ఓటర్ల ప్రేమను పొందాడో సాధించిన ఓట్ల శాతం చెబుతోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలో హైయెస్ట్ ఓట్ల తేడాతో నవీన్ యాదవ్ గెలవడం ఒక రకంగా సంచలనం. ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు హైయెస్ట్మెజారిటీ విష్ణువర్ధన్ రెడ్డి పేరు మీద ఉండేది. 2009లో జరిగిన ఎన్నికల్లో విష్ణువర్ధన్ రెడ్డి 21,741 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.. ఆయన రికార్డును చివరికి మాగంటి గోపీనాథ్ కూడా బద్దలు కొట్టలేకపోయారు. ఈ నియోజవర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గోపీనాథ్ రికార్డు సృష్టించారు.. 2014లో మాగంటి గోపీనాథ్ టిడిపి తరఫున పోటీ చేసి విజయం సాధించారు. నాటి ఎన్నికల్లో ఆయన 9,242 ఓట్ల మెజారిటీతో విజయంసాధించారు. 2018 ఎన్నికల్లో 16,004 ఓట్ల తేడాతో విజయం సాధించారు..గత ఎన్నికల్లో 16,338 ఓట్ల తేడాతో గెలుపును దక్కించుకున్నారు. ఇలా మూడుసార్లు తన మెజారిటీని పెంచుకుంటూ పోయారు. ఈనియోజకవర్గంలో పోటీ చేసిన నవీన్ యాదవ్ ఓటములు ఎదుర్కొన్న నేపథ్యంలో.. ఆ బాధను మరిపించే విధంగా 2025 లో జరిగిన ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఓటర్లు నవీన్ యాదవ్ కు బంపర్ మెజారిటీ అందించారు. నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి, భారత రాష్ట్ర సమితి అభ్యర్థి సునీత మీద ఏకంగా 24,729 ఓట్ల మెజారిటీ సాధించారు. నవీన్ యాదవ్ 98,988 ఓట్లు సాధించారు. 50.83 ఓట్ల శాతాన్ని సాధించారు. సునీత74,259 ఓట్లు సాధించారు. 38.13 ఓట్ల శాతాన్ని సాధించారు. బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి 17,061 ఓట్లు సాధించారు. 8.76 ఓట్ల శాతాన్ని సాధించారు.

## ఉపఎన్నికల లెక్కల్లో పార్టీలు

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. కానీ హైదరాబాద్ పరిధి మాత్రం చేతికి చిక్కలేదు. ఇక్కడ గత ఎన్నికల్లో ఒక్కరంటే ఒక్క అభ్యర్థి కూడా విజయం సాధించలేకపోయారు. ఉప ఎన్నిక రూపంలో వచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ ఉపయోగించుకుంది. కంటోన్మెంట్లో మొదట విజయం సాధించింది. ఇప్పుడు జూబ్లీహిల్స్లో కూడా విజయంసాధించింది. ఇదే క్రమంలో మిగతా ప్రాంతాల్లో పట్టుకోసం ప్రయత్నిస్తోంది. దీని కోసం ఇప్పటికే స్కెచ్ వేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా మంది నాయకులు హస్తం గూటికి చేరుకున్నారు. వారిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. వారంతా బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. ఒక పార్టీలో గెలిచి అధికార పార్టీలోకి వెళ్లిన వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పోరాటం చేస్తోంది. ఈ విషయంలో సుప్రీంకోర్టువిచారిస్తోంది. ఇప్పుడు ఈ కేసును తమకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రభుత్వం భావించే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ జోష్ను కంటిన్యూ చేస్తూ మరిన్ని ఉపఎన్నికలు ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యే వ్యూహం రచించే ఛాన్స్ ఉందంటున్నారు విశ్లేషకులు. పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేల్లో టెక్నికల్గా కొందరు పార్టీలో చేరినట్టు లేదు. కానీ వీరిలో ఒకరిద్దరు అధికార కార్యక్రమాల్లో కాంగ్రెస్ కండువా వేసుకొని కనిపించారు. కచ్చితంగా వారిపై వేటు పడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి గట్టిగానే చెబుతూ వస్తోంది. ఇప్పుడు వారిపై వేటు వేయడం కానీ, రాజీనామా చేయించడం ద్వారా ఉపఎన్నికలు వచ్చేలా కాంగ్రెస్ వ్యూహం మార్చేఅవకాశం ఉంది. అలాంటి వారిలో మొదటి స్థానంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉన్నారు. ఆయన గెలిచింది కారు గుర్తుపై కానీ ప్రస్తుతం కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఆయనతో కాంగ్రెస్ త్వరలోనేరాజీనామా చేయిస్తుందని మాట గట్టిగా వినిపిస్తోంది. త్వరలోనే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ రాజీనామా చేస్తారని ఆయనతోపాటు మరికొందరు అదే బాటలో మరికొందరు ఉంటారని చెబుతున్నారు. ఇలాచేయడం వల్ల కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోవాలని చూస్తోంది. అయితే ముందుగా జీహెచ్ఎంసీలో బలోపేతం దృష్టి పెట్టినందున లిస్ట్లో మొదట ఖైరతాబాద్ ఉన్నట్టు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. స్పీకర్, సుప్రీంకోర్టునిర్ణయం వచ్చేలోపు ఒకరిద్దరితో రాజీనామా చేయిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా క్రెడిట్ వస్తుందని ప్లాన్ చేస్తున్నారు. గతంలో రాజీనామా చేయించకుండా పార్టీ ఎల్పీలను విలీనం చేసుకున్నారు. తాము మాత్రం ఎమ్మెల్యేలతో రాజీనామాచేయించామని చెప్పుకోవచ్చు. గతానికి ఇప్పటికి ఉన్నతేడా గమనించదని ఆ నియోజక ప్రజల ముందు పెట్టవచ్చని కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# కారు గ్యారేజీకేనా...



**హైదరాబాద్, నవంబర్ 15,**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ శ్రేణులను మరింత కుంగ దీశాయి. సిట్టింగ్ స్థానాలను రెండింటిని గత రెండేళ్లలో కోల్పోవడం కూడా క్యాడర్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసింది. ఈ ఓటములకు కారణం అభ్యర్థులు కాదు.. కేవలం పార్టీ నాయకత్వమేనని స్పష్టంగా చెప్పాలి. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత దురదృష్టవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎమ్మెల్యేగా గెలిచిన నెలలు తిరగక ముందే ఆమె మరణించడంతో సాయన్న మరో కుమార్తె నివేదితను పోటీకి దింపారు. కానీ నాడు ఆ ఎన్నికల్లో బీజేపీ రెండో స్థానంలో గెలవగా, మూడో స్థానానికి బీఆర్ఎస్ పరిమితమయింది. ఇప్పుడు కూడా అన్ని పార్టీల కంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటించింది. తమ పార్టీకి చెందిన మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించారు. అయినా రెండుసార్లుబీఆర్ఎస్ గెలుపు సాధించలేదు. అంటే ఇక్కడ అభ్యర్థుల కంటే నాయకత్వాన్ని మాత్రమే ప్రజలు చూశారని చెప్పాల్సి ఉంటుంది. గత రెండేళ్లుగా పార్టీ అధినేత కేసీఆర్ ప్రజా సమస్యలపై పెద్దగా బయటకు రావడం లేదు.
అప్పుడప్పుడు బయటకు వచ్చి వెళ్లడం తప్ప ఆయన ఎక్కువగా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆరోగ్యం పరిస్థితులు కూడా ఆయనను బయటకు రానివ్వడం లేదు. దీంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలప్రచారాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నీ తన భుజాల మీద వేసుకుని చేశారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు. అయితే ప్రచారంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపైవిమర్శలు చేయడం తప్ప మరొకటి లేకుండాఉంది... పోల్ మేనేజ్ మెంట్ లో బీఆర్ఎస్ పార్టీ ఘోరంగా విఫలమయింది. కారుకు, బుల్ డోజర్ కు మధ్య పోటీ అంటూ పదే పదే ప్రచారం చేసినా ఆక్రమణల విషయంలోప్రజలు బుల్ డోజర్ వైపు మొగ్గు చూపారనుకోవాలి. డబ్బులు తక్కువ ఖర్చు పెట్టలేదనుకోవడం పొరపాటే. కాంగ్రెస్ తో పోటీ పడిందనే చెప్పాలి. అదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి రౌడీషీటర్ అని ప్రచారం ఒక పక్క చేస్తూమరికొందరి రౌడీషీటర్లకు పార్టీ కండువాలు కప్పడం కూడా బీఆర్ఎస్ చేసిన తప్పిదాల్లో ఒకటి. ఇక సీమాంధ్ర ఓటర్లను ఆకట్టుకోవడంలో కూడా కేటీఆర్ విఫలమయ్యారు. టీడీపీ తటస్థంగా ఉండటం కూడా కాంగ్రెస్ కులాభించింది. బీఆర్ఎస్ కు నష్టం చేకూర్చింది. ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో కేసీఆర్ వ్యవహరించిన తీరును, ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలిని ప్రజలు బేరీజు వేసుకున్నట్లే ఉంది. నాడు కేసీఆర్జనాలకు దగ్గరగా వచ్చే వారు కాదు. ఏ కార్యక్రమానికి హాజరయ్యే వారు కాదు. కానీ మొన్న తెలంగాణ కవి అందెశ్రీ మరణించినసమయంలో రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు కూడా అందరినీ కట్టిపడేసింది. ఇలా అనేకకారణాలు కారు కు హ్యాండ్ బ్రేక్ వేసినట్లయింది. మొత్తం మీద కేటీఆర్ చెప్పినట్లుగా తమను ప్రత్యామ్నాయంగా ప్రజలు చూస్తున్నారని చెప్పేకంటే ఎలా బలోపేతం కావాలో అవసరమైన చర్యలతో జనం ముందుకు వెళ్లాలి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలే తమను గెలిపిస్తాయని భావిస్తే మాత్రం జరిగే ఏ ఎన్నికల్లోనైనా కారు పార్టీకి భంగపాటు తప్పదన్నవిషయాన్ని గుర్తుంచుకోవాలి. వచ్చేస్థానిక సంస్థలఎన్నికల్లోనైనా, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనైనాబీఆర్ఎస్ నాయకత్వం తమ పంథాను మార్చుకోకుండా వ్యవహరిస్తే మరోసారి ఓటమిని రుచిచూడక తప్పదని గుర్తుంచుకుంటే మంచిది. పోరాటం కొనసాగుతుందిజూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎన్నికలు తమకు కొత్త ఉత్సాహాన్నితెచ్చాయన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి తామే ప్రధాన ప్రత్యర్థి అని తేల్చిచెప్పినట్లయిందని కేటీఆర్ అన్నారు. తాము గత శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలయినప్పటికీ ప్రజా సమస్యలపై స్పందించామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు చెప్పినట్లయిందని కేటీఆర్ అన్నారు. గెలుపు, ఓటములు పక్కన పెడితే ప్రజాస్వామ్యంపై చర్చ జరగాలని అన్నారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందన్నది ప్రజల్లో కూడా చర్చ జరగాలన్నారు. ఎన్నికలకు ముందే తాము అనేక విషయాలు బయటకు తెచ్చినా ఎన్నికలకమిషన్ పట్టించుకోలేదన్నారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, దొంగ ఓట్లు పోలయ్యాయని చెబుతున్నాఎవరూ తమ మొరనువినలేదన్నారు. ఈ ఓటమితో తాము నిరాశ చెందడం లేదని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వెళతామని కేటీఆర్ చెప్పారు.

# రేవంత్ సైలెంట్ వార్నింగ్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మరింత ఊపు తెచ్చింది. రెండేళ్లలో రెండు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ను రేవంత్ ఒంటి చేత్తో గెలిపించారు. గత రెండేళ్లలో రేవంత్ రెడ్డి నాయకత్వంపై అనేకప్రచారాలు జరుగుతున్నాయి. బీహార్ ఎన్నికల తర్వాత తెలంగాణలో ముఖ్యమంత్రిని మారుస్తారన్న ప్రచారం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల ప్రభావం కూడా ఈ ఉప ఎన్నికల్లో పనిచేయలేదు. ప్రత్యర్థులు చేసే విమర్శలను ప్రజలు పెద్దగా పట్టించుకోలేదన్నది ఈ ఎన్నిక ఫలితం ద్వారా చూడాలి. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అంత సులువుగా ఎంపిక కాలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా నాటి రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవడంలో విఫలమయింది... అందుకే టీడీపీ నుంచి వచ్చినా రేవంత్ రెడ్డిలో ఉన్న ఫైర్ ను చూసి కాంగ్రెస్ నాయకత్వం పీసీసీ చీఫ్ బాధ్యతలనుఅప్పగించింది. అప్పటి నుంచి నాడు పదేళ్ల నుంచి అధికారంలో ఉన్నకేసీఆర్ పై రేవంత్ రెడ్డి మాటల దాడి కూడా ప్రజలను ఆకట్టుకుంది. ఫలితంగా 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అందువల్లనే ఢిల్లీనాయకత్వం రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి అప్పగించింది. సీనియర్లున్నా, పార్టీని తొలి నుంచి అంటిపెట్టుకున్న వారు పార్టీలో ఉన్నా వారందరినీ పక్కన పెట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన కాంగ్రెస్నాయకత్వం ఆయన పనితీరును పరిశీలించిన తర్వాతనే నిర్ణయం తీసుకుంది. అయితే రేవంత్ రెడ్డి రాహుల్ దూరం పెడుతున్నారని కూడా ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారానికి ఈ ఎన్నిక ఫలితంతో చెక్ పెట్టినట్లయింది. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ముఖ్యమంత్రిని కూడా కేర్ చేయని ఎమ్మెల్యేలుంటారు. అలాంటి వారందరి నోళ్లు ఈ ఎన్నిక ఫలితం మూత పడేలా చేస్తుందనడలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యమంత్రి పదవి కొట్లాడి తెచ్చుకున్నది కాదని, కష్టపడి తెచ్చుకున్నదని రేవంత్ రెడ్డి ఈ ఎన్నికల్లో నిరూపించుకున్నారు. అందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయని విధంగా కార్నర్ మీటింగ్ లు, రోడ్ షోలు చేసి ప్రజలను మెప్పించి, ఒప్పించి సీటును దక్కించుకోగలిగారు. దీంతో రేవంత్ రెడ్డి నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీలో ఇక చెక్కు చెదరని విధంగా ఉందన్నది మరోసారి అర్థమయింది. ఆయన ప్రత్యర్థులకురేవంత్ ఈ రకంగా జవాబు చెప్పినట్లయింది. బాధ్యత పెరిగిందన్న రేవంత్జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ఉప ఎన్నికల్లో గెలుపుపై ఆయన మాట్లాడారు. గెలిస్తే గెంతులేయడం, ఓడిపోతే కుంగిపోవడం కాంగ్రెస్ పార్టీ నైజం కాదని అన్నారు. ఈ గెలుపు ప్రభుత్వ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోజీహెచ్ఎంసీ పరిధిలో సీట్లు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అదే సమయంలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ హైదరాబాద్ నగరంలో గెలిచిందని అన్నారు. కేంద్రం ప్రభుత్వం నిధులు రాబట్టుకునేందుకు కిషన్రెడ్డి అడ్డుకుంటున్నారని అన్నారు. జంటనగరాల్లో మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన కోరుకున్నారని అన్నారు. కేటీఆర్ అహంకారం తగ్గించాలని కోరారు. హరీశ్ రావు అసూయను, కేటీఆర్ అహంకారాన్ని ప్రజలు తీసుకోలేకపోతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా సమస్యలపై తగిన సూచనలు ఇవ్వాలని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే ప్రయోజనం లేదని అన్నారు. కిషన్ రెడ్డి అభ్యర్థిగా మారి ప్రచారంచేసినా పదిహేడు వేల ఓట్లు మాత్రమే వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీకి డిపాజిట్లు గల్లంతయ్యాయని అన్నారు. తమ పరిపాలనలో తీసుకున్న నిర్ణయాలకు ప్రజల ఆమోదం లభించిందనిచెప్పారు. . అధికారం శాశ్వతం కాదని, రాజకీయం వారసత్వం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఫేక్ సర్వేల ద్వారా లబ్ధిపొందాలనుకుంటే ప్రయోజనం ఉండదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఓట్ల శాతంపెరిగిందని, గత శాసనసభ ఎన్నికల్లో వచ్చిన దానికంటేపార్లమెంటు ఎన్నికల్లోనూ, ఉప ఎన్నికల్లోనూ ఓట్ల శాతం పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు కలసి కట్టుగా పనిచేస్తేనేఇంతటి ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

# నేరేడు పండు ప్రయోజనాల్లో మెండు.. తెలిస్తే వదిలిపెట్టరు!

## మధుమేహులకు మేలు చేసే పండు ఇది

## ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ లభ్యం

## జీర్ణప్రక్రియ, గుండె పనితీరును పెంచుతుంది



వర్షాకాలంలో విరివిగా, చౌకగా లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. దీన్నే జామూన్ అని కూడా అంటారు. నల్లగా, నిగనిగలాడుతూ కనిపించే ఇవి రుచిలో అద్భుతంగా ఉంటాయి. రుచిలోనే కాదు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఏటా కనీసం ఓ రెండు నేరేడు పండ్లు అయినా తినాలని, దీనివల్ల కాలేయ శుద్ధి జరుగుతుందని పెద్దలు కూడా చెబుతుంటారు. అసలు నేరేడు పండ్లలో ప్రయోజనాలు గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండలేరు. ఈ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కనుక మధుమేహులతోపాటు అందరూ హ్యాపీగా తినేయవచ్చు. ఇవి మధురంగానే ఉన్నప్పటికీ రక్తంలోకి చక్కెరలు వెంటనే విడుదల కావు. నిదానంగా విడుదల అవ్వడం వల్ల బ్లడ్ షుగర్ పెరగదు.

జామూన్ లో ఉండే జాంబోలిన్, ఎల్లాజిక్ యాసిడ్ ఇన్సులిన్ సెన్సిటివీని పెంచి బ్లడ్ షుగర్ ను నియంత్రిస్తాయి. టైప్ 1తోపాటు, టైప్2 దయాబెటిస్ కంట్రోల్ చేయడానికి ఇది మంచి పండు. జామూన్ లో యాంటీ ఆక్సిడెంట్లు అయిన యాంథోసియానిన్స్ ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో ఇది సాయపడుతుంది. ఆక్సిడేటెవ్ స్ట్రెస్, ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

జామూన్ పాంక్రియాస్ ను స్టిమ్యులేట్ చేసి మరింత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. బ్లడ్ షుగర్ నియంత్రణకు ఇన్సులిన్ కీలకంగా పనిచేస్తుంది.

జామూన్ లోని బయో యాక్టివ్ కాంపౌండ్లు.. మధుమేహం కారణంగా తలెత్తే డయాబెటిక్ నెఫ్రోపతీ, డయాబెటిక్ రెటీనోపతి, న్యూరోపతి సమస్యల నియంత్రణకు సాయపడతాయి.

నేరేడు పండ్లలో జీర్ణప్రక్రియ సామర్థ్యాలను పెంచే గుణాలు ఉన్నాయి. కనుక జీర్ణ సంబంధ సమస్యలు ఉన్న వారు దీన్ని తినాలి.

వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలోనూ జామూన్ సాయపడుతుంది. ఎందుకుంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సీ కూడా లభిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

జామూన్ లో కేలరీలు చాలా తక్కువ. కనుక బరువు పెరగరు. పైగా బరువు తగ్గించుకోవాలని అనుకునేవారికి ఇదొక ఆప్షన్.

యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ ఉండడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గించి, గుండెకు మేలు చేస్తుంది.

# గుండెపోటుకు ముఖ్య కారణం ఇదేనట..! తాజా అధ్యయనంలో వెల్లడి

### ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం రీసెర్చ్

### 930 మంది హృద్రోగ బాధితులను పరిశీలించి రిపోర్ట్

### అందులో 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడి



గుండెపోటు మరణాలతో పాటు హృద్రోగ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం చేసిన పరిశోధనలో గుండెపోటుకు ప్రధాన కారణం ఒత్తిడేనని తేలింది. తాజాగా జరిగిన ఈ పరిశోధనా ఫలితాలను ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రచురించింది.

హృద్రోగ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులపై జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం అధ్యయనం చేసింది. తీవ్రమైన, స్వల్ప గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 903 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని నెల రోజుల పాటు శాస్త్రీయ పద్ధతిలో వైద్యులు పరిశీలించారు. రోగులలో మొత్తం 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు తేలిందని చెప్పారు. వారిలో కొంతమంది అధిక ఒత్తిడితో మరికొందరు స్వల్ప స్థాయి ఒత్తిడితో బాధపడుతున్నారని తేల్చారు. మరీ ముఖ్యంగా ఒత్తిడితో బాధపడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉందని వివరించారు.

మారుతున్న జీవనశైలి వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా చాలామంది ఒత్తిడితో బాధపడుతున్నారని, ఈ ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ మోహిత్ గుప్తా వెల్లడించారు. గుండె పనితీరుపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో ఎక్కువ మంది అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫారెక్షన్ (తీవ్రమైన గుండెపోటు)కు గురైనట్లు చెప్పారు. ఇందులో 53 శాతం సివియర్ హార్ట్ ఎటాక్‌కు గురికాగా, 38 శాతం ఓ మోస్తరు గుండెపోటుకు గురైనట్లు పేర్కొంది. ఒత్తిడికి తద్వారా హృద్రోగ సమస్యలు పెరగడానికి ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, బీపీ, ఇన్సులిన్ తగ్గడం తదితర కారణమని ప్రొఫెసర్ డాక్టర్ మోహిత్ గుప్తా వివరించారు.

# ఈ సంకేతాలు ఉంటే.. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టే

### ఉదయం నిద్ర లేవగానే ఉల్లాసంగా అనిపించాలి

### భారంగా, బద్ధకంగా, అలసటగా ఉండకూడదు

### కురులు, కంటి సమస్యలు కనిపించకూడదు

### నెలవారీ రుతుక్రమం సరైన సమయానికి రావాలి



నిజంగా మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? ఎవరికి వారే దీన్ని తెలుసుకోవచ్చు. మనం ఎంత ఆరోగ్యవంతులమో మన శరీరమే చెబుతుంటుంది. ఆ సంకేతాలను పట్టుకుంటే చాలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సంకేతాల ఆధారంగా అవసరమైతే జీవనశైలి, ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు.

చక్కని ఆరోగ్యానికి మంచి నిద్ర ఎంతో అవసరం. మంచి నిద్ర అంటే.. ఉదయం లేచిన తర్వాత నీరసంగా, అలసటగా, బద్ధకంగా, అశక్తంగా అనిపించకూడదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఉల్లాసంగా, ఎంతో హాయిగా ఉండాలి. అలా అనిపిస్తే నిద్ర సైకిల్ మెరుగ్గా ఉన్నట్టు అర్థం. తగినంత సమయం నిద్ర పోతున్నారని అర్థం. ఉదయం లేచిన తర్వాత ఉల్లాసంగా లేకపోతే, తగినంత సమయం నిద్ర పోతున్నదీ, లేనిదీ గమనించుకోవాలి. తగినంత సమయం నిద్రించినా కానీ, అసలటగా, మగతగా అనిపిస్తుంటే శారీరక శ్రమ, పోషకాహారం లోపించినట్టు అర్థం చేసుకోవచ్చు.

శిరోజాల సమస్యలు నేటి తరంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవి జన్యు సంబంధితం అని అనుకుంటుంటారు. కాలుష్యం అని భావిస్తుంటారు. పోషకాహారం లోపించినా, ఒత్తిడి ఎక్కువైనా శిరోజాలు రాలిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. మీ శిరోజాలు ఆరోగ్యంగా ఉండి, జుట్టు రాలే సమస్య లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టే. శరీరం నుంచి వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు పోతాయి. మూత్రం రంగు స్పష్టంగా ఉంటే శరీరంలో నీటి పరిమాణం తగినంత ఉన్నట్టుగా అర్థం చేసుకోవాలి. డీటాక్సిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందని అర్థం. మూత్రం లేత పసుపు లేదా పారదర్శక రంగు కాకుండా మరీ ముదురు పసుపు, ఇతర రంగుల్లో వస్తుంటే అనారోగ్య సమస్యలకు సూచికగా భావించొచ్చు.

రోజువారీ మల విసర్జన సాఫీగా సాగిపోవాలి. ఈ కార్యక్రమం కోసం కష్టపడకూడదు. దానంతట అదే సంకేతం వచ్చి, విసర్జనకు వెళ్లేట్టు ఉండాలి. ఏరోజుకారోజు పెద్ద పేగు నుంచి మలం మలాశయంలోకి వచ్చి విసర్జితం అవుతుంటే.. జీర్ణ వ్యవస్థ క్రియలు సాఫీగా సాగిపోతాయి. లేదంటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ తదితర సమస్యలు వేధిస్తాయి.

రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకుంటూ.. వ్యాయామం కూడా చేసుకుంటూ ఉంటే, ఆ సమయంలో నొప్పులు, ఇతర ఇబ్బందులు లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టు భావించొచ్చు. నోటి ఆరోగ్యం కూడా మొత్తం ఆరోగ్యంలో భాగం. నోటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండకూడదు. రోజులో రెండు సార్లు బ్రష్ చేసి, గార్గిలింగ్ చేసే వారికి ఈ సమస్యలు రావు. మహిళల్లో రుతుసరి (రుతు చక్రం) నెలవారీ క్రమం తప్పకుండా ఒకే సమయానికి వస్తుంటే వారు ఆరోగ్యంగా ఉన్నట్టుగానే భావించొచ్చు. రోజువారీ ప్రాణాయామం లేదా యోగా లేదా వాకింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేసే క్రమం తప్పని అలవాటు ఉన్నవారు కూడా ఆరోగ్యంవంతులుగానే భావించొచ్చు. కళ్లు పొడిబారిపోవడం, కళ్లు ఎర్రబడడం, లేదా కంటి దురదలు వంటి సమస్యలు లేకపోతే కంటి ఆరోగ్యం సరిగ్గానే ఉన్నట్టు భావించాలి.

ఒక వయసు అంటే 40 ఏళ్లు దాటిన వారిలో మోకాలు, ఇతర కీళ్ల సమస్యలు కనిపించొచ్చు. కానీ, సమతులాహారం తీసుకుంటే, శారీరక, కండరాలు బలోపేతం అయ్యే వ్యాయామాలు చేస్తే ఇవి ఉండవు.

# ఒక్కసారి ఇన్వెస్ట్ చేస్తే చాలు.. ప్రతినెల రూ.5,500 వడ్డీ అకౌంట్లోకి.. బెస్ట్ పోస్ట్ ఆఫీస్ స్కీం..



అనవసర ఖర్చులు తగ్గించుకొని డబ్బు జమ చేయడం ఈ రోజుల్లో చాలా ముఖ్యం. అయితే, సంపాదించిన డబ్బును ఎక్కడ పెట్టాలి అనేదే పెద్ద సమస్య. స్టాక్ మార్కెట్‌లో పెడితే నష్టాలు వస్తాయి, మరి బ్యాంకు ఎఫ్‌డిలకు (ఫిక్స్‌డ్ డిపాజిట్లు) వడ్డీ తక్కువగా ఉంటుంది. అందుకే ఎక్కువ వడ్డీతో పాటు డబ్బుకు భద్రత కోరుకునే వారికి, పోస్ట్ ఆఫీస్ ప్రతినెల ఆదాయ పథకం (%వీ×ూ%) చాలా మంచి అప్షన్. ఈ పథకంలో మీరు ఒకేసారి డబ్బు డిపాజిట్ చేస్తే, దానిపై ప్రతీ నెల ఫిక్స్ వడ్డీ వస్తుంది. ఇందుకు మీరు ఒక పెద్ద మొత్తంలో డబ్బు పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలి.. దానిపై వచ్చే వడ్డీని ప్రతి నెలా లెక్కించి, మీ పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్లో జమ చేస్తారు. అంటే, మీకు ప్రతీ నెలా ఒక హామీతో ఖచ్చితమైన ఆదాయం వస్తుందన్న మాట. ఈ పథకం ఎవరికి : ముఖ్యంగా రిస్క్ (ప్రమాదం) లేని పెట్టుబడులను ఇష్టపడే సీనియర్ సిటిజన్లకు (60 ఏళ్లు పైబడిన వారికి), పదవీ విరమణ పొందిన వారికి (పెన్షనర్లు), గృహిణులకు ఇది చాలా బాగుంటుంది. మీ పెన్షన్ డబ్బులు లేదా సేవింగ్స్ ఇందులో పెట్టి, ఖర్చుల కోసం ప్రతీ నెలా ఫిక్స్ డబ్బును పొందవచ్చు. ఎంత పెట్టుబడి పెట్టవచ్చు: కనీసం వెయ్యితో ఈ అకౌంట్ ఓపెన్ చెయ్యొచ్చు. ఒకరి పేరు మీద అయితే అంటే సింగిల్ అకౌంట్లో 9 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఇద్దరు లేదా ముగ్గురి పేరు మీద అయితే అంటే జాయింట్ అకౌంట్గ అయితే 15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఎంత ఆదాయం వస్తుంది: ప్రస్తుతం ఈ పథకంలో ఏడాదికి 7.4% వడ్డీ ఇస్తున్నారు. 9 లక్షల సింగిల్ అకౌంట్ డిపాజిట్‌పై నెలకు రూ.5,550 ఆదాయం వస్తుంది. 15 లక్షల జాయింట్ అకౌంట్ డిపాజిట్‌పై నెలకు రూ.9,250 వరకు ఆదాయం వస్తుంది. ఈ పథకం కాలపరిమితి ఐదు సంవత్సరాలు. ఈ ఐదేళ్లు మీ అసలు డబ్బు (ప్రిన్సిపల్) లాక్ చేసి ఉంటుంది. మీకు కేవలం ప్రతినెల వడ్డీ మాత్రమే వస్తుంది. ఈ MIS పథకంలో ఎలాంటి పన్ను రాయితీలు (Tax Benefits) ఉండవు. ఇంకా ఈ పోస్టాఫీస్ పథకాలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తాయి కాబట్టి, మీ డబ్బుకు 100% భద్రత ఉంటుంది. అకౌంట్ ఎలా తెరవాలి: ముందుగా మీకు పోస్టాఫీసులో ఒక సేవింగ్స్ అకౌంట్ ఉండాలి. అకౌంట్ లేకపోతే ఆధార్ కార్డు, అడ్రస్ ప్రూఫ్, ఫొటోలు వంటి కేవైసీ (%ఖ్జ%) పేపర్స్ ఇచ్చి అప్లికేషన్ ఫార్మ్ తో ఓపెన్ చేయవచ్చు.

# వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు మన దేశంలో ఇలాంటి స్కీం ఉందని ఎంత మందికి తెలుసు..?






దేశవ్యాప్తంగా కోట్ల మంది స్ట్రీట్ వెండార్లకు ఆర్థిక భద్రత కల్పించే పథకంగా కేంద్రం తీసుకొచ్చిందే పీఎం స్వనిధి స్కీమ్. కరోనా మహమ్మారి సమయంలో జీవనోపాధి కష్టాల్లో ఉన్న చిన్నచిన్న వ్యాపారులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు 2020లో దీనిని మోడీ సర్కార్ ప్రవేశపెట్టింది. 2030 వరకు ఈ స్కీమ్ అందుబాటులో ఉండనుంది.

ఈ స్కీమ్ ద్వారా దాదాపు కోటి 10 లక్షల మందికి లబ్ధి చేకూరింది ఇప్పటి వరకు. కేవలం రుణ సాయం మాత్రమే కాకుండా భవిష్యత్తులో వీధి వ్యాపారులు తమ వ్యాపారానికి తక్షణ సహాయం పొందటానికి క్రెడిట్ కార్డు సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకురాబడింది. స్కీమ్ కింద అర్హులైన చిన్న వ్యాపారులు ఇప్పుడు రూపే క్రెడిట్ కార్డులను రూ.30వేల లిమిట్ తో అందుకుంటున్నారు.

**పీఎం స్వనిధి ఎలా పనిచేస్తుంది..?**

పీఎం స్వనిధి స్కీమ్ కింద చిన్న వీధి వ్యాపారులకు ప్రారంభ దశలో మ్నొదటి సారి రూ.10వేలు లోన్ అందిస్తారు. కానీ ఆగస్టులో ప్రకటించిన మార్పుల ప్రకారం.. ఆ మొత్తాన్ని రూ.15వేలకు పెంచారు. రెండవ విడతలో ఇచ్చే రూ.20వేల లోన్ అమౌంట్ రూ.25వేలకు పెంచబడింది. అలాగే మూడో విడతగా ఇచ్చే రూ.50వేల రుణం మాత్రం ఎలాంటి మార్పులు లేకుండా అలాగే కొనసాగించబడుతోంది.

**రూపే క్రెడిట్ కార్డు సౌకర్యం..**

ప్రస్తుతం నిబంధనల మార్పుతో రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించిన వ్యాపారులకు యూపీఐతో అనుసంధానమైన రూపే క్రెడిట్ కార్డు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించి కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కార్డుతో స్ట్రీట్ వెండార్లు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రుణాలు పొందగలరు. రూ.30వేల లిమిట్ కలిగిన కార్డులను రిటైల్ అండ్ హోల్ సేల్ లావాదేవీలకు వినియోగించినప్పుడు రూ.16వందల వరకు క్యాష్ బ్యాక్ ప్రోత్సాహాన్ని కూడా ప్రభుత్వం అందిస్తోంది. గతంలో ఈ స్కీమ్ నగరాల్లోని లైసెన్స్ వ్యాపారులకు మాత్రమే వర్తించేది. కానీ ఇప్పుడు ప్రభుత్వం దాని పరిధిని సెమీ అర్బన్ ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఈ పథకాన్ని గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆర్థిక సేవల విభాగం సంయుక్తంగా అమలు చేస్తున్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థల ద్వారా వ్యాపారులకు రుణాలు పొందటాన్ని సులభతరం చేశాయి.

# బాలయ్య 'అఖండ-2'.. అక్కడే తొలి అడుగు..



మోనాల్ గజ్జర్ యొక్క ఫ్యాషన్ స్టైల్‌లో మాస్టర్ క్లాస్

టాలీవుడ్ నటసింహం నందమూరి బాలకృష్ణ.. అఖండ 2 తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమా.. డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ తాండవం సాంగ్ ప్రోమో ఓ రేంజ్ లో అలరించింది. మ్యూజిక్ లవర్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. సాంగ్ పై పెద్ద ఎత్తున ఇంట్రెస్ట్ క్రియేట్




చేసింది.అయితే అఖండ మూవీలోని సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో అందరినీ మంత్ర ముగ్ధులను చేసిన స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్.. ఇప్పుడు అఖండ 2తో మరోసారి అదరగొట్టేలా కనిపిస్తున్నారు. పవర్ ఫుల్, డివైన్ మోడ్ లో అలరించనున్నట్లు తాండవం సాంగ్ ప్రోమో ద్వారా ఇప్పటికే అందరికీ క్లారిటీ వచ్చేసింది.తమన్ కంపోజ్ చేసిన ది తాండవం సాంగ్ ను దిగ్గజ గాయకులు శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ ఆలపించారు. ఏదేమైనా సాంగ్ కోసం ఇప్పుడు అంతా వెయిట్ చేస్తుండగా.. మరో రెండు రోజుల్లో పాట విడుదల అవ్వనుంది. ఈ నేపథ్యంలో తమన్ తాజాగా క్రేజీ అప్డేట్ ఇచ్చారు. స్పెషల్ మీడియా రిలీజ్ చేశారు.తాండవం సాంగ్ ఫైనల్ మిక్సింగ్ కంప్లీట్ అయిందని తెలిపిన తమన్.. పాట ఫుల్ పవర్ ఫుల్ గా ఉంటుందని అంచనాలు పెంచారు. అదిరిపోయే బీట్ తో అందరినీ ఆకట్టుకుంటుందని తెలిపారు. అదే సమయంలో తాండవం సాంగ్ ను ముంబైలో రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. జుహులోని పీవీఆర్ మాల్ లో విడుదల చేయనున్నామని ప్రకటించారు.ఇద్దరు గొప్ప గాయకులు శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన తాండవం సాంగ్ ను వినేందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని తమన్ వీడియోలో తెలిపారు. అయితే పాన్ ఇండియా రేంజ్ లో విడుదల అవ్వనున్న అఖండ ది తాండవం మూవీ ప్రమోషన్స్ తొలి అడుగు నార్త్ లో పడనుందన్నమాట. ఫస్ట్ సింగిల్ మంచి రెస్పాన్స్ అందుకుని మేకర్స్ లో జోష్ నింపుతుందనే అంచనాలు ఉన్నాయి. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# మహేష్ కోసం రూల్స్ బ్రేక్ చేస్తున్న జక్కన్న



ఒక సినిమాను చెక్కాలంటే జక్కన్నకు ఏళ్లు కావాలి. ప్రతీ ఫ్రేమ్‌ను ఒక శిల్పంలా మలుస్తాడు. అందుకే ఆయన సినిమా కోసం ఫ్యాన్స్ కళ్లల్లో ఒత్తులేసుకుని ఎదురుచూస్తారు. కానీ ఈసారి ఆ జక్కన్న శైలిలో ఏదో తెలియని వేగం కనిపిస్తోంది. ఇది చూసి ఇండస్ట్రీ వర్గాలే ఆశ్చర్యపోతున్నాయి. సహజంగా సినిమా మొదలయ్యాక అప్‌డేట్స్ ఇవ్వడానికి ఏళ్లకు ఏళ్లు సమయం తీసుకునే రాజమౌళి.. ఈసారి మాత్రం దూకుడు మీదున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేస్తున్న గ్లోబల్ ప్రాజెక్ట్ (SSMB29) విషయంలో ఆయన ప్లానింగ్ షాకిస్తోంది. వరుస అప్‌డేట్లు, పోస్టర్లు అంటూ హోరెత్తిస్తున్నారు. నిజానికి, రాజమౌళి సినిమా అంటే 2027 చివరి వరకు రాదని అందరూ ఫిక్స్ అయిపోయారు. 'బాహుబలి', ' సినిమాల అనుభవం అదే చెబుతోంది. కానీ SSMB29 విషయంలో మాత్రం సీన్ రివర్స్‌లో ఉంది. నవంబర్ 15న భారీ కర్టెన్ రైజర్ ఈవెంట్ ప్లాన్ చేయడం, సినిమాకు సంబంధించిన హడావుడిని కంటిన్యూస్‌గా మెయింటైన్ చేస్తుండటం చూస్తుంటే, ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ వస్తున్నాయి. ఈ స్పీడ్‌కు కారణం మహేష్ బాబేనని గట్టిగా టాక్ వినిపిస్తోంది. మహేష్ ఎప్పుడూ తక్కువ టైమ్‌లో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఇష్టపడతారు. ఆయన కోసమే జక్కన్న తన పంథా మార్చుకున్నారని అంటున్నారు.

ఈ లెక్కన సినిమా 2027 చివర్లో కాకుండా, 2027 ప్రారంభంలోనే థియేటర్లలోకి వచ్చేయొచ్చని ఊహాగానాలు మొదలయ్యాయి. చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం, షూటింగ్ పార్ట్‌ను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని రాజమౌళి ప్లాన్ చేశారట. ఈ సినిమాకు ఆలస్యం అయ్యే ఏకైక అంశం భారీ వీఎఫ్ఎక్స్ పనులు మాత్రమే. వాటిని పక్కన పెడితే, మిగతా పనులన్నీ చకచకా జరిగిపోతున్నాయట. 'గ్లోబ్‌ట్రాటర్' లేదా 'వారణాసి' అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్న ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. అంతేకాదు, అభిమానుల ఆకలి తీర్చడానికి రాజమౌళి ఏకంగా మూడు నిమిషాల టీజర్‌ను సిద్ధం చేస్తున్నారని కూడా సమాచారం. ఇదే కనుక నిజమైతే, జక్కన్న-మహేష్ బాబు సృష్టించబోయే ఆ గ్లోబల్ అడ్వెంచర్ విజన్ ఎలా ఉండబోతుందో ముందే చూసేయొచ్చు. ఈ స్పీడ్ చూస్తుంటే, ఫ్యాన్స్ వెయిటింగ్‌కు త్వరగానే తెరపడేలా ఉంది.

# గ్లోబ్ ట్రాటర్ 'సంచారి'.. ఈ ట్విస్ట్ ఏంటి?

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో రూపొందుతున్న భారీ చిత్రం గ్లోబ్ ట్రాటర్ నుంచి రీసెంట్ గా మొదటి పాట రిలీజ్ అయిన విషయం తెలిసిందే. సంచారి టైటిల్ తో వచ్చిన ఆ పాటను స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ ఆలపించడం విశేషం. మహేష్ రోల్ వీరత్వాన్ని, యాత్రను ఆ పాట వర్ణించిందనే చెప్పాలి. అయితే శ్రుతి హాసన్ గాత్రం గూస్ బంప్స్ తెప్పించేలా ఉండడంతో పాట విని ఫ్యాన్స్, మ్యూజిక్ లవర్స్ పండగ చేసుకుంటున్నారు. చైతన్య ప్రసాద్ రాసిన లిరిక్స్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయని చెబుతున్నారు. కీరవాణి కంపోజిషన్ అదిరిపోయిందని అంటున్నారు. ఓవరాల్ గా సాంగ్ మంత్రముగ్ధుల్ని చేస్తుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

ప్రస్తుతం సోషల్ మీడియాలో సాంగ్ తెగ వైరల్ అవుతోంది. అదే సమయంలో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. ఆ పాటపై కాపీరైట్ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2%ఔజు×%, ఎడ్డా హేస్ రాసిన బర్న్ సాంగ్ లాగే సంచారి పాట ఉందని కొందరు నెటిజన్లు ఇప్పుడు చెబుతున్నారు. అంతే కాదు కంపేర్ చేసిన ఆడియో క్లిప్స్ ను కూడా పోస్ట్ చేస్తున్నారు. అది విన్న కొందరు నెటిజన్లు.. కాస్త చిన్న సిమిలారిటీస్ ఉన్నాయని అంటున్నారు. దీంతో ఆ విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. దానిపై మూవీ టీమ్ నుంచి ఇప్పటి వరకు ఎవరూ రెస్పాండ్ అవ్వలేదు. ప్రస్తుతం వారంతా ఎల్లుండి రామోజీ ఫిల్మ్ సిటీలో జరగబోయే భారీ ఈవెంట్ ఏర్పాట్లతో బిజీ బిజీగా ఉన్నారు. నిజానికి.. %టూవీదీ% 29 ప్రాజెక్టు ప్రమోషన్స్.. సంచారి సాంగ్ తో మొదలయ్యాయని చెప్పాలి. కొన్ని నెలల క్రితం జస్ట్ ప్రీ లుక్ ను విడుదల చేసిన జక్కన్న.. సంచారి సాంగ్ ను సడెన్ సర్ప్రైజ్ గా రిలీజ్ చేసి సందడి చేశారు. మంచి అంచనాలు కూడా క్రియేట్ చేశారు. కానీ పాటపై కాపీరైట్ గుసగుసలు రావడంతో హాట్ టాపిక్ గా మారింది. అయితే నెటిజన్లు పోస్ట్ చేస్తున్న ఆడియో క్లిప్స్ లో సిమిలారిటీస్ చాలా అంటే చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో మ్యూజిక్ వరల్డ్ లో అలాంటివి కామన్ అని పలువురు మూవీ లవర్స్ ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. రాజమౌళి అలాంటి విషయాల్లో ఎప్పుడు మిస్టేక్ చేయరని అంటున్నారు. చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని గుర్తు చేస్తున్నారు. కానీ ఇప్పుడు చిన్న సిమిలారిటీ.. సాంగ్ చుట్టూ కాపీ రైట్ ఆరోపణ వచ్చేలా చేసింది. మరి దీనిపై మేకర్స్ రెస్పాండ్ అవుతారేమో చూడాలి.



సోనమ్ బజ్వా తన గార్జియస్ స్టైల్‌తో తలలు పట్టుకుంది